# హైదరాబాద్ వార్త



## అసంతృప్తులకు గాలం

- అసంతృప్తి నేతలకు బుజ్జగింపులు
- పావులు కదుపుతున్న నాయకులు
- ఎటు వెళ్లాలో తెలియక అయోమయం



హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త : సాధారణంగా ఎన్నికలు వచ్చాయంటే ఆ గట్టునుంటావా.. ఈ గట్టునుంటావా.. అని నేతలు అడుగుతుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఈ సిన్ రివర్స్ అవుతోంది. ఏ గట్టునుండాలో అర్థం కాని అయోమయ పరిస్థితి వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువకులకు ఎదురవుతోంది. ఒక పార్టీ కండువా వేసుకోగానే మరో పార్టీ నాయకులు వారిని కలిసి తమ వైపు లాగేస్తున్నారు. ఈ లోపే అవతలి పార్టీ వాళ్లు బలవంతంగా కండువా కప్పేస్తున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ పోటీచేసే ఆశావహులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఇటు నుంచి అటు. అటు నుంచి ఇటు పార్టీ మారుతున్నారు. ఇలా పోటాపోటీగా చేరికలు జరుగుతుండడంతో ఒక్కోసారి ఏ పార్టీలో ఉన్నారో వారికే అర్థం కాని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్నికలవేళ కండువా మార్చే నాయకులు ఎక్కువైపోయారు. ఈ రోజు ఈ పార్టీ, రేపు ఇంకో పార్టీ అన్నట్లు తయారైంది పలువురు నాయకుల వ్యవహారం. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల్లోకి వలసల పరంపర కొనసాగుతున్నది. చేరికలపై ఇప్పటి వరకు చోటా మోటా నాయకులు అడపా దడపా పార్టీలు మారారు. నామినేషన్ల పర్వం ప్రారంభం కావడం, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, గోషామహల్ మినహా దాదాపు అన్ని పార్టీలు అభ్యర్థులు ప్రకటించారు. దీంతో ప్రస్తుతం చేరికల పర్వం జోరందుకుంది. అభ్యర్థులు కాలనీల్లో పర్యటించిన సమయంలో తమ పార్టీల కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు. ఇక బస్తీలు, కాలనీల్లోని యువతపై దృష్టి సారించారు. ద్వితీయ శ్రేణి ఓటర్లను, కొద్దో గొప్పో ఓటర్ల వద్ద పలుకుబడి కలిగిన వారిని చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఎప్పటి నుంచో పార్టీ మారాలని చూస్తున్నవారు ఇదే అదనుగా భావిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ముఖ్యంగా ఖైరతాబాద్, ఎల్బీనగర్, అంబర్‌పేట, జూబ్లీహిల్స్, ఉప్పల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో పలువురు నాయకులు ఇటు నుంచి అటు. అటు నుంచి ఇటు పార్టీ మారుతున్నారు. టికెట్ ఆశించి భంగపడ్డ వారు, సముచిత స్థానం దక్కనివారు పక్క పార్టీల్లోకి వెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు. తమ వర్గీయులు, సహచరులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తూ ఏదో ఒక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

### అభ్యర్థులంతా ఎన్నికల నిబంధనలు పాటించాలి : డిసిపి



రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆర్ఓ కార్యాలయం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, పోలీసు అధికారులు

నార్సింగి, నవంబర్ 3 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గం నుంచి నామినేషన్లు వేసే అభ్యర్థులు ఆర్.ఓ కార్యాలయం వదనద ఎన్నికల నిబంధనలు పాటించాలని డిసిపి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో రాజేంద్రనగర్ ఆర్.ఓ కార్యాలయం వద్ద డిసిపి నేతృత్వంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ఆర్.ఓ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో పాటు 200.మంది పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారని తెలిపారు. నామినేషన్లు వేసేందుకు ఆర్.ఓ కార్యాలయంకు వచ్చే అభ్యర్థితో పాటు నలుగురు మాత్రమే రావాలని సూచించారు. ర్యాలీలు సైతం నిబంధనలకు లోబడే చేయాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించామని, అక్కడే వాహనాలు పార్కింగ్ చేయాలని రోడ్లపై పార్కింగ్ చేస్తే ట్రాఫిక్ పోలీసులు కేసులు పెడ్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు గంగసాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### తమ్ముడి కోసం బీజేపీలో పని చేస్తా

ధర్నాచౌక్, నవంబర్ 3, ప్రభాతవార్త: తన తమ్మునికి బీజేపీ టిక్కెట్టు కేటాయించటం వల్ల తాను ఇకపై బీజేపీలో పనిచేస్తానని కాంగ్రెస్ నాయకులు పూస కృష్ణ తెలిపారు. తన తమ్మునికి ముషీరాబాద్ టిక్కెట్టు కేటాయించటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

### కార్తీక మాసానికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు

అఫ్జల్‌గంజ్, నవంబర్ 3 ప్రభాతవార్త: త్వరలో ప్రారంభం కానున్న పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రసిద్ద పుణ్యక్షేత్రంగా భక్తుల సౌకర్యార్థం వెలుగుతున్న అరుణాచలం మందిరానికి టిఎస్.ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు టిఎస్ ఆర్టీసి రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఈనెల 25వ తేది నుంచి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి బయలు దేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం మంది రానికి చేరుకుంటాయన్నారు. ప్రయాణికి ప్రతి ఒక ప్రయాణి కుడికి 3690 రూపాయలు నిర్ణయించినట్లు చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రసకందాయంలో రాజేంద్రనగర్ రాజకీయం

**నువ్వా-నేనా అన్నట్లు తలపడబోతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి**

**అదను కోసం ఎదురు చూస్తున్న ఎంఐఎం పార్టీ**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. మూడు ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు బలమైన అభ్యర్థులను బరిలో నిలుపడంతో గెలుపు కోసం నువ్వా-నేనా అన్నట్లు తలపడబోతున్నారు. గతంలో బిఆర్ఎస్‌కు ధీటుగా బదులిచ్చే అభ్యర్థులు లేక గెలుపు వన్‌సైడే అవుతూ వచ్చింది. కానీ ఈ సారి కాంగ్రెస్, బిజెపిలు గెలుపు కోసమే బరిలో దిగినట్లు కనిపిస్తున్నాయి. దీంతో ఈ దఫా వన్‌సైడ్ ఓటింగ్‌కు తెర పడినట్లు కనిపిస్తుంది.

### చేసిన అభివృద్దే గెలిపిస్తుంది : ప్రకాశ్‌గౌడ్



గత 15.సంవత్సరాలుగా నేను రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్దే నన్ను నాలుగో సారి గెలిపిస్తుందని బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మౌళిక వసతులు లేక అవస్థలు పడుతూ, కుగ్రామాలుగా ఉన్న ఈ ప్రాంతాన్ని 2009.నుంచి వేల కోట్లను ఖర్చు చేసి ప్రణాలికబద్దంగా అభివృద్ది చేశామన్నారు. నేడు రాజేంద్రనగర్ ప్రాంతంలో గ్రామాలన్నీ కనుమరుగై హైటెక్ సిటీ వలే కనిపిస్తుందన్నారు. రాత్రి వేళల్లో ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తుంటే గ్రామాలు, మున్సిపాలిటీలలో వెలిగే లైట్లు, రోడ్లను చూస్తుంటే రాజేంద్రనగర్‌లోనే ఉన్నామా అమెరికాలో ఉన్నామ అన్న ఆనందం కలుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిన సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికి చేరాయని, గడప గడపకు వెళ్లి ప్రజలను కలిసి నన్ను ఆశీర్వదించాలని అడిగి, వరుగా నాలుగోసారి విజయం సాధించి తీరుతానని ప్రకాశ్‌గౌడ్ పేర్కొంటున్నారు.

### ఆరు గ్యారంటీలే గెలుపును సాధించి పెడుతాయి : నరేందర్ ముదిరాజ్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలే ఈ ఎన్నికల్లో నన్ను గెలిపించి తీరుతాయని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ పేర్కొంటున్నారు. మహాలక్ష్మీ పతకం కింద మహిళలకు ప్రతీనెల రూ.2,500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ఏటా రూ.15,వేలు, కూలీలకు రూ.12వేలు, వర పంటకు రూ.500ల బోనస్‌లు, గృహజ్యోతి కింద 200.యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్ల కింద పేదలందరికి ఇంటి స్థలం, రూ.5లక్షలు, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత కింద రూ.4.వేల పింఛన్లు, రూ.పది లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా అందిస్తామన్నారు. పేదలకు అండగా నిలబడే పార్టీ కాంగ్రెస్ వైపే రాజేంద్రనగర్ ప్రజలు చూస్తున్నారని కస్తూరి నరేందర్ తెలిపారు.

### కాషాయం జెండా ఎగురవేసి తీరుతాం : తోకల శ్రీనివాస్‌రెడ్డి



ఈ సారి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేసి తీరుతామని బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేస్తున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పతకాలే నా గెలుపుకు పునాదులవుతున్నా యన్నారు. పదేళ్ల బిజెపి కాలంలో ఒక్క రూపాయి అవినీతి స్కాంలు, స్కీంలు జరుగలేదని, మచ్చలేని పాలన అందిస్తున్న నరేంద్రమోడీ పాలన రాజేంద్రనగర్‌లో అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఓటర్లకు తోకల భరోసా ఇస్తున్నారు. మైలార్‌దేవుపల్లిలో గత 9.ఏళ్లుగా చేస్తున్న అభివృద్దే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధనాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లి ఓటర్లను చైతన్యపరుస్తానని తెలిపారు. ఉత్తర భారత ఓటర్లు, అన్ని పార్టీలలోని రెడ్డి సామాజిక వర్గం ఓట్లు, యువతరం ఓట్లు ఈ దఫా గెలుపోటములను నిర్ధారిస్తాయని, లక్కీగా ఈ వర్గం ఓట్లన్నీ బిజెపికి అనుకూలంగా ఉండటం నా విజయానికి దోహదం చేస్తాయని తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొంటున్నారు.

### గెలుపు ఓటములను మార్చబోతున్న ఎంఐఎం

ఈ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ ఓటింగ్ శాతం 60.వేలకు పైగానే ఉంది. క్యాడర్ ఉన్న, బలమైన బిసి నేత జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఎంఐఎం టికెట్ దక్కితే ప్రధాన అభ్యర్థులకు గెలుపును దూరం చేసి పతంగి విజయ కేతనం ఎగురవేసే అవకాశం కూడా కనిపిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న ఒప్పందం రాజేంద్రనగర్‌లో కొనసాగితే పోటీ త్రికోణంగా, ఒప్పందంను కాదని బలమైన అభ్యర్థిని బరిలో నిలిపితే ఎంఐఎం సత్తా చాటే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

నార్సింగి, నవంబర్ 3 ప్రభాతవార్త : ఇప్పటి వరకు బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కాంగ్రెస్ నుంచి మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, బిజెపి నుంచి తోకల శ్రీనివాస్‌రెడ్డిలకు అసెంబ్లీ బరిలో దిగే అవకాశం దక్కింది. దీంతో ఈ ముగ్గురి మధ్యనే పోరు రసవత్తరంగా సాగేలా కనిపిస్తుంది. ముక్కోణపు పోటీ ఉండబోతుందని, ఒక్కో ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలని నాయకులు అడుగులు వేస్తున్నారు. అదును కోసం కాచుకొని కూర్చున్న ఎంఐఎం పార్టీ సైతం ఈ దఫా గట్టి అభ్యర్థిని బరిలో నిలిపి విజయం సాధించాలన్న ఉద్దేశంతో కనిపిస్తుంది. రెండు మార్లు ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిల్చిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఈ సారి అవకాశం దక్కకపోవడంతో ఆయన ఎంఐఎం పార్టీ నుంచి టికెట్‌ను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు చర్చ జరుగుతుంది. ఒకవేళ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఎంఐఎం టికెట్ దక్కితే రాజకీయం మరింత రసకందాయంలో పడడం ఖాయంగా కనిపిస్తుంది. ఎంఐఎం మైనార్టీ ఓట్లతో పాటు హిందువుల ఓట్లు కూడా రాబట్టాలనుకుంటే పట్టు, క్యాడర్ ఉన్న నేత జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అవకాశం ఇవ్వవచ్చున్న వాదనలు వినిపిస్తున్నాయి.

### యజ్ఞపూజలో పాల్గొన్న ఈటల రాజేందర్



బేగంబజార్, నవంబర్ 3ప్రభాతవార్త: సీతారాంబాగ్‌లో శ్రీరామ మందిరంలో ఘనంగా నిర్వహిస్తున్న భారత భాగ్య సమృద్ధి యజ్ఞాన్ని శాసనసభ్యులు ఈటెల రాజేందర్, టి.రాజాసింగ్‌లు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. యాగశాలలో జరుగుతున్న యజ్ఞ పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. యజ్ఞం నిర్వాహకురాలు మాధవిలత ఈటెల రాజేందర్, రాజాసింగ్‌లను సత్కరించి ప్రసాదాలను అందచేశారు. దేశ సమృద్ధిన్ని కాంకిస్తూ అంతటి మహత్తర కార్యాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. హైందవ సంస్కృతిని ప్రతిభింబించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ ద్వారా ప్రజలలో చైతన్యం వస్తుందన్నారు. ప్రతినిధులు యమన్‌సింగ్ పాల్గొన్నారు.

### కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం

**కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల గద్దర్**



కాంగ్రెస్ సీనియర్ నేత డిబి దేవేందర్‌ను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి వెన్నల గద్దర్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల గద్దర్ ధీమా వ్యక్తం చేశారు. పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో పార్టీ సీనియర్ నేత డిబి దేవేందర్‌ను పికెట్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి మద్దతు కోరారు. ఆయన మద్దతు పొందిన అనంతరం ఆమే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎగురవేసేందుకు నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఆమే తెలిపారు.

### 119 స్థానాలకు ఎన్‌సిపి పోటీ

సైఫాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త: నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలో పోటి చేస్తుందని, అభ్యర్థుల లిస్టు శని, ఆదివారాల్లో ప్రకటిస్తామని పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు పికె నరేష్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి జుమ్మి గోపాల్ తెలిపారు. శుక్రవారం ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పదేళ్ళపాటు కాలం గడిపారని ఆరోపించారు. రెండు సార్లు తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు అవకాశం ఇచ్చిన పట్టించుకోలేదని, ప్రస్తుతం కొత్త, కొత్త హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, ఎన్నికల్లో గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

## ఏడు మంది అభ్యర్థులను ప్రకటించిన ఎంఐఎం

**అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న తొమ్మిది మంది ఎంఐఎం అభ్యర్థులు**

**ఏడు మంది అభ్యర్థులను ప్రకటించిన ఎంఐఎం- ఇద్దరు మాజీ మేయర్లకు అవకాశం కల్పించారు**

**నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, మెహరాజ్‌కు యాకుత్‌పుర టిక్కెట్**

**ముంతాజ్ అహ్మద్ ఖాన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రిలకు దక్కని టిక్కెట్లు**



చాంద్రాయణగుట్ట - అక్బరుద్దీన్



చార్మినార్ - మీర్ జుల్ఫీకర్ అలీ



మలక్‌పేట్ - అబ్దుల్లా బలాల



కార్వాన్ - మొహియుద్దీన్



యాకుత్‌పుర
జాఫర్ హుస్సేన్ మెహరాజ్



నాంపల్లి
మాజిద్ హుస్సేన్

చార్మినార్, నవబంరు 3 ప్రభాతవార్త : ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తరుపున పోటీ చేసే ఏడు మంది అభ్యర్దుల పేర్లను ప్రకటించారు. దారుసలాంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన విలేకర్ల సమావేశంలో అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం చార్మినార్, యాకుత్‌పుర, కార్వాన్, చాంద్రాయణగుట్ట, నాంపల్లి, మలక్‌పేట్, బహదూర్‌పుర, రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేయనున్నదని తెలిపారు. బహదూర్‌పుర, రాజేంద్రనగర్, జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్దులను తర్వాత ప్రకటిస్తామని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం చార్మినార్, యాకుత్‌పుర నియోజకవర్గాల నుంచి శాసన సభ్యులుగా ఉన్న మహ్మద్ ముంతాజ్ అహ్మద్ ఖాన్, సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రిలకు టిక్కెట్లు లభించలేదు. చార్మినార్ నియోజకవర్గం నుంచి చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కుమారుడైన డాక్టర్ నూరుద్దీన్ ఓవైసీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ మాత్రం మాజీ మేయర్, రెండు సార్లు కార్పొరేటర్‌గా విజయం సాధించిన చార్‌మహల్ ప్రాంతానికి చెందిన మీర్ జుల్ఫికర్ అలీని చార్మినార్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా ప్రకటించి అశ్చర్య పరిచారు. మరో మాజీ మేయర్ అహ్మద్ నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా 2009లో ఎన్నికై 2011 నుంచి 2014 వరకు నగర మేయరగా కొనసాగిన మహ్మద్ మాజిద్ హుస్సేన్‌ను నాంపల్లి నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించారు. కాగా నాంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులుగా కొనసాగుతున్న జాఫర్ హుస్సేన్ మెహరాజ్ పాతబస్తీ యాకుత్‌పుర నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు..

ఎంఐఎం పార్టీ ఇద్దరు మాజీ మేయర్లుకు శాసన సభ్యులుగా పోటీ చేసే అవకాశాన్ని ప్రస్తుత ఎన్నికల్లో కల్పించింది. చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్, యాకుత్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే, పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రిలకు ఈ సారి టిక్కెట్లు దక్కలేదు. ముంతాజ్ అహ్మద్ ఖాన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి సేవలను అన్ని విధాల వినియోగించుకుంటామని ఎంపి అస దుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మహ్మద్ మోజం ఖాన్ పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించలేదు. చార్మినార్ నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించిన చార్మినార్ ఎమ్మెల్యే మహ్మద్ ముంతాజ్ అహ్మద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగనున్నారని ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి.

### మద్యం, గంజాయి విక్రయిస్తున్న పలువురిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త : బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం, గంజాయి విక్రయిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వేణు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలలో ఉన్న నేపథ్యంలో పలు బృందాలుగా ఏర్పడి విసంస్రృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా కల్తీ మద్యంను అడ్డుకొనేందుకు గూగుల్ స్టోర్‌లో నుంచి వెరిట్‌యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, మద్యం సీసా మూతపై ఉన్న స్టిక్కర్‌పై ఉన్న బార్ కోడ్‌ను స్కానింగ్ చేయడం ద్వారా మద్యం యొక్క వివరాలు తెలుస్తాయన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న అటువంటి సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అక్రమంగా మద్యం నిలువ ఉంచడం, విక్రయించడం, రవాణా చేయడం వంటి వాటి గురించి టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 ద్వారా సమాచాం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటామని బాలానగర్ పోలీస్‌స్టేషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వేణు కుమార్ తెలిపారు.

### అంబర్‌పేటలో కాషాయ జెండా ఎగురవేస్తాం: కృష్ణాయాదవ్



మీడియాతో మాట్లాడుతున్న అంబర్‌పేట బిజెపి అభ్యర్థి సి.కృష్ణాయాదవ్, చిత్రంలో ఓ.శ్రీనివాస్‌రెడ్డి, వై.అమృత, శ్యామ్‌రాజ్

హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గం బిజెపికి అడ్డాఅని, అంబర్‌పేటలో కాషాయ జెండా ఎగురవేస్తామని అంబర్‌పేట నియోజకవర్గం బిజెపి అభ్యర్థి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ అన్నారు. శుక్రవారం శివం రోడ్డులోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అవినీతి, కుటుంబ పాలన అంతమోందించేందుకు ప్రజలు మార్పు కోరుతూ బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో సిఎం బిసి అభ్యర్థిఅని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడంతో రాష్ట్రంలో బిసి లంతా బిజెపిని స్వాగతిస్తున్నారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాబోతున్నదని జోష్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న అంబర్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి ద్వారా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఎక్కడ మంచిపేరు వస్తుందోనని, నిర్మాణ పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. తన హాయంలో, కిషన్‌రెడ్డి హాయాంలోనే అంబర్‌పేటలో స్కూళ్లు, ఆస్పత్రులు, కమ్యూనిటీహాళ్లు, పార్కులు, డ్రైనేజీ, వాటర్ లైన్లు, రోడ్ల విస్తరణ పనులు జరిగాయని వివరించారు. అంబర్‌పేటలో పర్సెంటేజీల కోసం వేసిన రోడ్డును తవ్వి మళ్లీ వేస్తున్నారని, జనం కూడా ఈ పర్సెంటేజీలతో విసిగిపోయారని చెప్పారు. అధికార పార్టీకి కేవలం ధన బలం మాత్రమే ఉందని, డబ్బులు ఎప్పుడూ పనిచేయవు. ఓటు ద్వారా అంబర్‌పేట వాసులు బుద్ధి చెబుతారని అన్నారు. అంబర్‌పేట నుంచి తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించానని చెప్పారు. బిజెపికి పటిష్టమైన భూత్‌స్థాయి నుంచి నాయకత్వం ఉందని, పార్టీ నాయకుల సమన్వయంతో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి అంబర్‌పేటలో విజయం సాధిస్తామని అన్నారు. బిజెపి కేంద్ర నాయకత్వం తనకు అంబర్‌పేట బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్రమోడీ, జెపి నడ్డా, అమిషా, కిషన్‌రెడ్డిలకు కృతజ్ఞుతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జాయింట్ ట్రెజరరీ ఓ.శ్రీనివాస్‌రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్‌రాజ్, మురళీధర్‌రెడ్డి, కత్తుల సుదర్శన్, జయకుమార్, మధుసూదన్ యాదవ్, నందకిషోర్‌యాదవ్, ఏడెల్లి అజయ్‌కుమార్, సూర్యప్రకాష్‌సింగ్, మురళీ, డివిజన్ అధ్యక్షులు మూల రవీందర్‌గౌడ్, చుక్క జగన్, దాసోజు నాగభూషణంచారి పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన సదస్సు

కొంపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శుక్రవారం కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సాయికృష, సాయిబాబానగర్, పోచమ్మ గడ్డ, దూలపల్లి వార్డు కార్యాలయం, అయ్యప్ప కాలనీ, దూలపల్లి వీకర్ సెక్షన్ కాలనీ ప్రాంతాలలో ఓటు హక్కుపై సంబంధిత అధికారులు స్వీప్ ఆక్టివిటీస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలని, నిజాయితీగా ఓటు హక్కును విని యోగించుకోవాలని, 80ఏళ్ళు పైబడిన వృద్ధులకు, దివ్యాం గులకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి బ్యాలెట్ ఓటింగ్ పద్దతి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.లత, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్‌రెడ్డి, ఎంఈపిఎంఎ కో ఆర్డినేటర్ జె.పద్మావతి, బిల్ కలెక్టర్ జి.నందా కుమార్, అప్పలరాజు, మున్సిపల్ సిబ్బం ది, రెసోర్స్ పర్సన్స్, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## నవ సమాజం స్థాపనకు ఐక్యంగా పోరాడుదాం


సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తం

సైఫాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త: పేద ప్రజల ఐక్యత, కార్మికుల హక్కుల సాధన కోసం నవ సమాజ స్థాపనకు ఐక్యంగా పోరాడదామని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమ ని పురుషోత్తం చెప్పారు. లోక్‌నా యక్ జయప్రకాష్‌నారాయణ స్థాపిం చిన ఈ ఎస్‌పిఐ పేద ప్రజలు, కార్మికులు, కర్షకులు, ప్రభుత్వ ఉద్యోగులు, కా ంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. శుక్రవారం నారాయణగూడలో ఎస్‌పిఐ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఇందు కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన ప్రజలు పిలుపు నిచ్చారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ విధానాలతో దేశం తిరోగమనం వైపు వెళుతున్నదని, ఇప్పటికే కార్మిక సంఘాలను, చట్టాలను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఝాన్సీ, బి.సుజాత, ఎం.రామస్వామి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

చిక్కడపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్యఅనుచరుడు మారిశెట్టి నర్సింగరావు ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు. రెండు రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ఈ మేరకు మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. తాను ముఠా గోపాల్‌తో గత మూడు దశాబ్దాలుగా అనుబంధం కలిగి ఉన్నానని, పార్టీలోని కొందరు వ్యక్తుల చర్యలు, తనకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం, ఇచ్చిన వారికి మూడుసార్లు నామినేటెడ్ పదవులను కట్టబెట్టడం, పార్టీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో విసిగివేసారి పార్టీకీ రాజీనామా చేసినట్లు వివరించారు.

## పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలి

**బిజెపి సీనియర్ నేత నందారెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 3,ప్రభాతవార్త: పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న వారికి బిజెపి అధినాయత్వం ప్రాధాన్యత ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు నందారెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో ప్రస్తుతం అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని పార్టీని నమ్ముకున్న వారిని కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యతనిస్తున్నారని ఇది సరైన విధానం కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా పార్టీ అధినాయత్వం కొత్త-పాతవారిని సమన్వయం జరిగేలా చూడాలని ఆతర్వాత ఎవరికీ ఏప్రాధాన్యత ఇవ్వలో పూర్తిస్థాయి సమాలోచనలు జరిపి సమర్థవంతంగా నిర్వహించే వారికి పర్యవేక్షకులుగా నియమించాలన్నారు. ముఖ్యంగా కొంత మంది కొత్తగా వచ్చిన వారి వల్ల పాతవారికి అన్యాయం జరుగుతందని ఈవిషయంతో పార్టీ దృష్టి సారించాలని లేకుంటే పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు బిజెపికి దూరమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు కేవలం వారి సొంత ప్రయోజనాల కోసమే ఆలోచిస్తారని వారు ఏనాడు బిజెపి సిద్దాంత ప్రాతిపదికన పనిచేసే నాయకులు కాదని అధి ష్టానం గుర్తుంచుకోవాలన్నారు. కావున ఏస్వార్థం లేకుండా పనిచేసేది కేవలం బిజెపి కార్యకర్తలు, నాయకులేనన్న విషయాన్ని పార్టీ అధినాయకత్వం గుర్తించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ఇంటింటికి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు


కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న స్థానికులు

నాచారం, నవంబర్ 3 ప్రభాతవార్త: ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని కోరుతూ స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో రూపొందించిన కరపత్రాలను గడపగడపకు పంచుతూ ప్రచారం నిర్వహిం చారు. స్థానిక మర్రిగూడ కాలనీలో ప్రచారం చేశారు. అభివృద్దిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని స్థానికులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమాఖ్య ర్యాలీ పాల్గొన్న టిఎన్‌జిఓ ఉద్యోగులు



గన్‌ఫౌండ్రి, నవంబర్ 3ప్రభాతవార్త: తమ డిమాండ్ల సాధన కొరకు ఢీల్లీలో నిర్వ హించిన ర్యాలీలో తెలంగాణ నాన్ గజిటెడ్ సెంట్రల్ ఉద్యో గులు పెద్ద ఎత్తున్న పాల్గొ న్నారు. రాంలీలా మైదానంలో నిర్వహించిన అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య తలపెట్టిన చితావని ర్యాలీలో పెద్ద ఎత్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో టిఎన్‌జిఓ సెంట్రల్ యూనియన్, కార్యదర్శి మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మన్, మెదక్‌జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా ప్రతినిధులు కుర్రాడి శ్రీనివాస్, మొహమ్మద్‌అబ్దుల్ ముజీబ్, బి.శంకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతం ఉన్న అతిపెద్ద సమస్య, కాంట్రిబ్యూటరీ పెన్షన్, రద్దు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్‌చేశారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సు


విద్యుత్ వినియోగదారుల సదస్సులో పాల్గొన్న చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్, ఎడిఇ విజయ్ కుమార్ కులకర్ణి, ఉద్యోగులు

చార్మినార్, నవంబరు 3 ప్రభాతవార్త : తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ ఆవతరణ సందర్భంగా పాతబస్తీలోని చార్మినార్, ఫలక్‌నుమా, మీరాలం సబ్ డివిజన్ల కార్యాలయాలలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. సాలార్‌జంగ్ మ్యూజియం సమీపంలోని డిఇ విద్యుత్ కారా ్యలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ బిల్లులు, మీటర్లతో పాటు ఇతర విద్యుత్ సమస్యలకు సంబంధించిన సమస్య లపై వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు అక్కడకక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్, చార్మినార్ ఎడిఇ విజయ్ కుమార్ కులకర్ణితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి నేతలు కృషి చేయాలి

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**


కంటోన్మెంట్ నేతలతో సమావేశమైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, నవంబర్ 3 ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యాకర్తలు ఉమ్మడి గా పనిచేసి లాస్య నందితను అత్య ధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన అధ్యక్షుడు కిరణ్, పార్టీ ఇంచార్జి నర్సింహ యాదవ్ ఇతర నేతలతో మంత్రి సమావేశమయ్యారు. విభేదాలు ఉంటే పక్కన పెట్టి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం పైనే దృష్టి సారించాలని అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతో కృషి చేశారని, ఆయన కుమార్తె లాస్య నందితకు ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. ఎట్టి పరిస్థితిలో లాస్య నందిత విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో పెంట శ్రీహరి, రావుల సతీష్, గిరిరావు, యాదగిరి, రిచర్డ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి వాసులు 100మంది బిజెపి మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్, బిఆర్ఎస్ నాయకులు కె.బిక్షపతి వారి మిత్రబృందం శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## వినియోగదారులకు సకాలంలో విద్యుత్ సేవలు

**మీరాలం ఎడిఈ వెంకటేష్ గౌడ్**


మీరాలంలో జరిగిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో పాల్గొన్న ఎడిఈ వెంకటేష్ గౌడ్, విద్యుత్ ఉద్యోగులు

చాంద్రాయణగుట్ట, నవంబరు 3 ప్రభాతవార్త : పాతబస్తీ లోని విద్యుత్ వినియోగ దారులకు సకాలంలో విద్యుత్ సేవలు అందిస్తున్నామని మీరాలం ఎడిఈ వెంకటేష్ గౌడ్ అన్నారు. మీరాలం సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణ లో జరిగిన విద్యుత్ వినియో గదారుల సదస్సులో పాల్గొ న్న ఎడిఈ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారుల సదస్సులో వినియోగ దారుల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించటం జరిగిందని తెలిపారు. సమావేశంలో మీరాలం సెక్షన్ ఎఈ షబ్బీర్ అహ్మద్, చందూలాల్ బారాదరి ఏఈ శ్రీనివాస్, అత్తాపూర్ సెక్షన్ ఏఈ సత్యనారాయణ గౌడ్‌తో పాటు సబ్ ఇంజనీర్లు, ఈఆర్ఓ సిబ్బంది పాల్గొన్నారు.

### పూజలు చేసిన్న బిఆర్ఎస్ నాయకుడు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్

అఫ్జల్‌గంజ్, నవంబర్ 3ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన సస్యరాజ శ్యామల యాగం పూజలో గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకుడు గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సస్యశామలంగా ఉండాలని రాజశ్యామల యాగం చేస్తున్నట్లు చెప్పారు.

## తొలిరోజు కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నగరా మోగింది. శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారం భమైంది. అసెంబ్లీ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరిక్షించుకు నేందుకు పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్న అభ్యర్థులు తొలిఘట్టమైన నామినేషన్లను వేసేందుకు పెద్దగా ఆసక్తి చూప లేదు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ తన నామినేషన్‌ను ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డికి సమర్పించారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేశారు. తొలిరోజు తన నామినేషన్‌ను దాఖలు చేసిన కా ంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేస్తూ కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలే పార్టీ అభ ్యర్థులను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వేలాదిగా కాంగ్రెస్‌పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వలసవస్తున్నారన్నారు.

## బీఆర్ఎస్ ఇంటిదారి పట్టడం ఖాయం

**బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి**


విలేకరులతో మాట్లాడుతున్న మేకల సారంగపాణి

సికింద్రాబాద్, నవంబర్ 3 ప్రభాతవార్త: కేసీఆర్, పద్మారావు గౌడ్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం అని బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయం సాధించి తెలంగాణ ముఖ్యమంత్రిగా బీసీని నియమిస్తామని ప్రకటించ డాన్ని హర్షం వ్యక్తం చేస్తూ సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి శివాజీ విగ్రహం నుంచి చిలకలగూడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నామాలగుండులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకల సారంగపాణి మాట్లాడుతూ సికింద్రా బాద్ నియోజ కవర్గంను అభివృద్ధి చేయలేని పద్మారావు గౌడ్ కుటుంబ పాలనను గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు హరి, నాగేశ్వర్‌రెడ్డి, రమేష్ నీలం శ్రీనివాస్, అజయ్, కారుణాకర్, లావణ్య, భాగ్యమ్మ, శోభరాణి, నాగశిరోమణి, అనుష పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్ మైనార్టీ గ్రూప్ సమావేశం


సమావేశంలో పాల్గొన్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, నవంబర్ 3, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ ఆఫీస్‌లో శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ మైనార్టీ బూత్, గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాగంటి గోపినాథ్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశాలు చేశారు. అందరు ప్రతి గడపకు వెళ్ళి కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయాలన్నారు. అందరు చాలా మంచిగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, షేక్ జావీద్, సయ్యద్ అజీమ్, సయ్యద్ నజీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడిన్ స్కూల్ - ఎన్ఎస్‌డిసి భాగస్వామ్యం

హైదరాబాద్, నవంబర్ 3,ప్రభాతవార్త: భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని విప్లవాత్మకంగా మార్చే దిశలో ,ఓడిన్స్కూల్, ప్రముఖ అప్స్కిల్లింగ్ ప్లాట్‌ఫామ్ ,నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డిసి)తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈమేరకు శుక్రవారం నగరంలో జరిగిన సమావేశంలో సిఈఓ విజయ్ మాట్లాడుతూ గణనీయమైన నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో ఓడిన్స్కూల్ ప్రారంభించడం జరిగిదన్నారు. భారతదేశంలో అత్యుత్తమ ప్రభుత్వ -ప్రైవేట్ భాగస్వామ్యంలో ఒకటైన ఎన్ఎస్‌డిసితో సహకరిం చడం తమకు సంతోషంగా ఉందన్నారు. దీంతో తమ గ్రాడ్యుయేట్స్ జాతీయ ప్రభుత్వసంస్థచే దృవీకరించబడుతారని ఎన్ఎస్‌డిసి పోర్టల్‌నుంచి సర్టిఫికేట్లు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

## గల్లి గల్లీలో రోహిన్‌రెడ్డి ప్రచారం.. బొట్టుపెట్టి మహిళలు హారతులు


అంబర్‌పేటలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి.

హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబర్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి బాగ్‌అంబర్‌పేటలో పర్యటించారు. శుక్రవారం అంబర్‌పేట మహంకాళి టెంపుల్‌లో రోహిన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపి వి.హనుమంతరావు తదితర సీనియర్ నాయకులతో కలిసి రోహిన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని బుర్జుగల్లి, కుమ్మరివాడ, గజానంద్‌గడ్డ, భరత్‌నగర్, మందుల బస్తీ, జామ్ జామ్ మసీద్ తదితర ప్రాంతాల్లో హట్టసంగా, ఉత్సాహంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ అవ్వను, తాతలను, ఆడబిడ్డలను అప్యాయంగా పలకరిస్తూ ప్రచారం కొనసాగించారు. గల్లి గల్లిలో రోహిన్‌రెడ్డికు బొట్టు పెట్టి మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు నెలా నెలా రూ.2500 ఇస్తామని, గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందజేస్తామని, బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ హామీలను పునరుద్ఘాటించారు. ఈ ప్రచార కార్యక్రమం లో పిసిసి కార్యదర్శులు లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, లక్‌పతి యాదగిరిగౌడ్, మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, నారాయణస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తిబాబు, శ్రీధర్‌గౌడ్, కుంకుమ రాజేశ్వర్, షేక్ జమీర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి హిమాయత్‌నగర్ కార్పొరేటర్ దంపతుల రాం..రాం..

**కన్నీటి పర్యంతమైన కార్పొరేటర్ దంపతులు**
**ఖైరతాబాద్ నియోజవర్గం అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి వేధింపులకు గురి చేశారు**
**కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక**




విలేకరుల సమావేశంలో రోదిస్తున్న మహా లక్ష్మీ, రామన్‌గౌడ్ (ఇన్‌సెట్‌లో) బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న మహాలక్ష్మీ, రామన్‌గౌడ్

సైఫాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్, ఆమె భర్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం రామన్‌గౌడ్ శుక్ర వారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ నియోజవర్గం అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి గత రెండు సంవత్సరాలుగా తమను మానసికంగా, శారీరకంగా వేదింపులకు గురిచేశారని, చివరికి ఆయన అనుచరులు తమపై దాడులు, హత్యాప్రయత్నానికి పాల్పడ్డారని వారు కన్నీటిపర్యంతమైయ్యారు. శుక్రవారం నారాయణగూడలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయాలను కేంద్ర, రాష్ట్రాల నాయకత్వాలకు విన్నవించుకున్న పట్టించుకోలేదని విమర్శించారు. కులాలు, బస్తీలపేర్లతో కార్యకర్తలను విడదీశారని, కక్షపూరితంగా తమపైన వ్యవహరించారని ఆరోపించారు. తాము గత 36 సంవత్సరాలుగా బిజెపిలో సేవలు అందిస్తున్నామని, కన్నతల్లిలాంటి పార్టీని వీడటం చాలా బాధగా ఉన్నప్పటికి చింతల రామచంద్రారెడ్డి వల్లనే వీడక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్ళిన పట్టించుకోలేదని, బిజెపి పెద్దలను కలువనీయకుండా చింతల అడ్డుకున్నారని, నీతి నిజాయితీగా పనిచేస్తున్న తమకు పార్టీలో అన్యాయం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. 75 ఎళ్ళ చింతలకు ఏ విధంగా పార్టీ అధిష్టాన వర్గం టిక్కెట్ కేటాయిం చిందని ప్రశ్నించారు. తమ కార్యకర్తల అభిప్రాయం మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని చెప్పారు. ప్రజలకు న్యాయం చేయాలం టే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో తమ అనుచరులతో చేరుతున్నామని వారు వివరించారు.

**బిజెపిలో చేరిన హిమాయత్‌నగర్ కార్పొరేటర్..**

బిజెపికి రాజీనామా చేసిన హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, ఆమె భర్త జి.రామన్ గౌడ్ మధ్యాహ్నం రాష్ట్ర మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, దానం నాగేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు వందలాది మంది డివిజన్ కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు.

## ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియ



రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద బందోబస్తు

ధర్నాచౌక్, నవంబర్ 3, ప్రభాతవార్త: శుక్రవారం ఉదయం 11 గంటల నుండి ముషీరాబాద్ రిటర్నింగ్ (తహసీల్దార్) కార్యాలయంలో నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి రోజు కావటంతో నామినేషన్‌లు ఎవరూ దాఖలు చేయలేదని, కేవలం 12 నామినేషన్ పత్రాలను మాత్రం అభ్యర్థులు తీసుకువెళ్లారని అధికారులు తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి ఘటనలకు అవకాశం లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి వి.లక్ష్మి నారాయణ తెలిపారు. కార్యాలయం వద్ద హెల్ప్ డెస్కులను ఏర్పాటుచేసి, నామినేషన్ పత్రాలను పూరించే విషయంలో సహాయం అందించేందుకు హెల్ప్‌డెస్కులు కూడా ఏర్పాటు చేశామన్నారు.

**గోషామహల్‌లో మొదటి రోజు మూడు నామినేషన్లు దాఖలు**

**గోషామహల్..** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలో భాగంగా గోషామహల్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యరి ్దగా సునీతరావు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.విక్టర్ తెలిపారు. సోషలిస్ట్ పార్టీ నుంచి రమేష్ రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. మొదటి రోజు మూడు నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు.

## అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో కాలేరు వెంకటేష్**


కాచిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అంబర్‌పేట బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్

హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో రెండోసారి అంబర్‌పేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కెసిఆర్ కు కానుకగా ఇస్తానని అంబర్‌పేట బిఆర్ఎస్ అభ్యర్థి కాలే రు వెంకటేష్ అన్నారు. ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడో సారి గెలుపుకాయమని పేర్కొన్నారు. శుక్రవారం కాచిగూడ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. డివి జన్ పరిధిలోని సుందర్‌నగర్, నెహ్రునగర్, అంజుమాన్ బాద, శ్యామ్‌నగర్, నవాబ్‌సాబ్ బాడలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గల్లి గల్లిలో కాలేరుకు బొట్టు పెట్టి మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో చేపట్టే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పథకాల గురించి వివరించారు. సౌభాగ్యలక్ష్మీ పథకం కింద గృహి ణులకు నెలకు మూడు వేల రూపాయలు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. నవంబరు 30వ తేదీనా జరగబోయే ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఏ బస్తీ, కాలనీకి వెళ్లినా మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పడుతూ ఆదరిస్తున్నారని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి, మళ్లీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఐదేండ్లలో అంబర్‌పేట నియోజకవర్గం అనూహ్య అభివృద్ధి సాధించిందన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి, ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్, బిజెపి నాయకులు వస్తు న్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

## తోకల శ్రీనివాస్‌రెడ్డి ఇంటి వద్ద సంబురాలు చేసుకున్న క్యాడర్

**రాజేంద్రనగర్‌లో కాషాయం జెండాను ఎగురవేస్తాము : తోకల**


రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆ పార్టీ నాయకులు

నార్సింగి, నవంబర్ 3 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా తోకల శ్రీనివాస్‌రెడ్డిని బిజెపి అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఇంటి వద్ద క్యాడర్ సంబురాలు చేసుకుంటున్నారు. శుక్రవారం బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తోకల ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలిపి, ఎన్నికల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి తరపున బరిలో దిగే అవకాశం నాకు కల్పించినందుకు అధిష్టానంకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ సారి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాషాయం జెండాను ఎగురవేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అధికార బిఆర్ఎస్ పార్టీ చేసిన ప్రజా వ్యతిరేఖ విధానాలను, కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పతకాలను గడప గడపకు తీసుకెళ్లి విజయం సాధిస్తామన్నారు. చాలా మంది ప్రజలు బీఆర్ఎస్ పట్ల విముఖత చూపుతున్నారని, వారందరిని కలిసి దేశం, ధర్మం కోసం బీజేపికి ఓటు వేయాలని కోరుతామన్నారు. పార్టీలోని సీనియర్, జూనియర్ నాయకులందరిని కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకొని ముందకెళ్తామన్నారు. ఎన్నికలలో గెలుపొందేందుకు ప్రత్యేక ప్రణాలిక సిద్ధం చేసుకున్నామని, దాన్ని నాయకులమంతా కలిసి చర్చించుకొని సమిష్టిగా అమలు చేస్తామన్నారు. మణికొండ, బండ్లగూడ, నార్సింగి మున్సిపల్ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తోకల ఇంటికెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సార్‌నాయక్ నగర్ నుండి బిజెపిలోకి చేరికలు




జీడిమెట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ డివిజన్ పరిధి, ఎస్సార్‌నాయక్ నగర్‌లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50మంది కార్యకర్తలతో కలిసి గాజులరామారంలోని బిజెపి కార్యాలయంలో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి ఆయన కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, నాయకులు గుబ్బల రమణ, బొబ్బ ప్రసాద్, కుమ్మరి శంకర్, భీమరాజు, దశరథ్, కుమారస్వామి, మాల్యాది మేసి, కులకరి, కృష్ణంరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, దాతిక, శ్రీనివాస్, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు సీఎం కెసిఆర్ : ఎమ్మెల్యే వివేకానంద


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త: తెలంగాణ ఆడబిడ్డల కాళ్ళవద్దకు మంచినీటిని తీసుకొచ్చిన అపర భగీరథుడు సీఎం కెసిఆర్ అని, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కోట్ల రూపాయల నిధులతో రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతులను కల్పించామని ఎమ్మెల్యే కెపి వివేకానంద పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్పలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్ భాస్కర్, అర్జున్‌ల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుంచి 100మంది, కాంగ్రెస్ పార్టీ నుండి 200మంది ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ నాడు మంచినీటి కోసం విలవిలలాడిన రాజీవ్ గృహకల్పలో 3.41కోట్లతో ఇంటింటికి మంచినీటి పైప్‌లైన్ ద్వారా నీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కూడా ఇలా కొనసాగాలంటే మరోమారు భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. సునీత, పరమేశ్వరి, కేజియా, భగయా, శైలజ, లక్ష్మీ, జగదాంబ, దేవి, సత్య, రామ, చంద్రకళ, భారతి, మణమ్మ, విజయ, సత్యవాణి, స్నేహ, పద్మ, భాగ్య, ఆనంద్, కుమారి, జగదీష్, నరసింహా, పంత్, లోకేష్, నాగ, మేనక, సమిత, దివ్యలు పార్టీలో చేరారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం : బండి రమేష్


బండి రమేష్‌కు హారతి పడుతున్న మహిళలు

బాలానగర్ జోన్ ప్రతినిధి నవంబర్ 3, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం బాలాజీ నగర్ డివిజన్ బి బ్లాక్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ఇంటింటికి పాదయాత్ర చేయగా కాలనీ ప్రజలు చెపుతున్న బాధలను స్వయంగా విని బాధపడి మాట్లాడుతూ ఈ రెండు సార్లు ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు కానీ పది కొత్త రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందన్నారు. ఎందరో నిరుద్యోగులు ఉన్నారని వారు దినసరి కూలీ పనిచేసుకుంటున్నారని అన్నారు. ఉద్యోగం వస్తుందని వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెంచుకున్నారని ఆ ఆశలను నిరాశగానే మిగిల్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యంశ్రీరంగం, తుమ్మ వేణు, కృష్ణరాజ్‌కోట్, మారుతి, శ్రవణ్‌చారి, అంజిరెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



బేగంపేట నవంబరు 3,ప్రభాతవార్త : అన్నా శీనన్నా మా సమస్యలు ఎన్నో పరిష్కరించినవ్. అభివృద్ధి పనులు చేసినవ్. ఈ సారి ఎన్నికల్లో మా ఓట్లు నీకే వేస్తాం. భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం అంటూ శుక్రవారం రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్ట, చుట్టల్ బస్తీలలో మహిళలు మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని కి మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. బీజేపీ మహిళా మోర్చా రాంగోపాల్‌పేట డివిజన్ వైస్ ప్రెశిడెంట్ ఆశారాణి, మహేందర, యవత దేవేందర్, కన్నా, సాయినాథ్, శ్రీకాంత్, వేణు, మధుల ఆధ్వర్యంలో సుమారు 30మంది వరకుబీ ఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గం కూడా ఎంతో అభివృద్ధి చేసామని, ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. మంత్రి వెంట మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణాగౌడ్, అత్తిశివయ్య, రాజేష్, సతీష్, మిట్టు, మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, కిషోర్, ఆంజనేయులు, విజయ్, సాయి, రాకేష్, కిరణ్, దేవమ్మ, పద్మ, నిర్మలత పాల్గొన్నారు.

## బిజెపి ఆత్మీయ సమావేశం



నిజాంపేట్, నవంబర్ 3, ప్రభాతవార్త : బిజెపి మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధరరావు ప్రగతినగర్‌లో నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ భాజపా నాయకులను ఆత్మీయ సమావేశంలో కలిశారు. గురువారం రాత్రి జరిగిన ఈ తేనీటి సమావేశంలో వారి అనుభవాలను రంగరించి భాజపా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ గెలుపేధ్యేయంగా అందరం పని చేయాలని సూచించారు. పార్లమెంట్ కో కన్వీనర్ డా.ఎం.ఆర్.ఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమాశేంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సులోచన, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రామచంద్రనాయక్, ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్ ప్రొ.చంద్రమౌళి, కార్పోరేషన్ భాజపా ప్రధాన కార్యదర్శులు నరేంద్రచౌదరి, భిక్షపతియాదవ్, గొల్ల క్రిష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మదన్‌గౌడ్, కార్యదర్శులు శేషారావు, సత్యనారాయణ, అజయ్‌కుమార్‌రెడ్డి, డా.శ్రీనివాసగౌడ్, యువమోర్చా అధ్యక్షులు సాయికృష్ణారెడ్డి, ఎస్టీమోర్చా అధ్యక్షులు అశోక్ నాయక్, రవియాదవ్, ఈశ్వర్‌రెడ్డి, ప్రసాదరాజు, నవ్య, నరసింహారెడ్డి, అశోక్, వినోద్‌నాయక్, లింగారెడ్డి, మల్లంపేట శ్రీనివాసగౌడ్, రమేష్, మహదేవ్‌బోస్లే, వీరేశ్, శిల్ప, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట అభివృద్ధి చేసిన ఘనత మాదే

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**


అడ్డగుట్టలో ఎన్నికల ప్రచారం జరుపుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

అడ్డగుట్ట, నవంబర్ 3 ప్రభాతవార్తః అభివృద్ధి చేసి అడ్డగుట్టను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత తమదేనని, పేద ప్రజల జీవితాల్లో వెలుగులను నింపేందుకు నిరంతరం తపిస్తూ శ్రమిస్తున్నామని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావు గౌడ్ అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్‌తో కలిసి అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రెండోరోజు విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. రియోపాయింట్, బుద్ధానగర్, లోహియానగర్, బోయబస్తీ, మొండిబండనగర్, మరాఠాబస్తీ, తుకారంగేట్ తదితర ప్రాంతాల్లో పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం సాగింది. ఈ సందర్భంగా స్థానికుల నుంచి పద్మారావు గౌడ్‌కు మంచి స్పందన లభించింది. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, సునిత, నేతలు కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్, అడ్డగుట్ట నాయకులు పాల్గొన్నారు.

## ఉట్టిపడిన భారతీయుల సంప్రదాయక వస్త్రధారణ ప్రదర్శన


డా. ఐశ్వర్యను యూత్‌ఐకాన్‌తో సత్కరిస్తున్న రామచంద్రరావు, కొండలరావు, దైవజ్ఞశర్మ, మహ్మద్‌రఫీ తదితర ప్రముఖ అతిథులు

రవీంద్రభారతి, నవంబరు 3 ప్రభాత వార్త : భారతీయ స్త్రీ శిఖర సమానురాలు, ప్రవహించే నదీమతల్లులు, హిమాలయ పర్వ తాలంత గొప్పదని, బహుముఖీన ప్రజ్ఞాసంపత్తికి, యజ్ఞతుల్య వైభవానికి శ్రీకారం చుట్టిందని, ప్రపంచంలోనే భారతీయ హైందవ దేవతా సంప్రదాయ వస్త్రధారణ, ముఖ్యంగా చీరకట్టు ఎంతో ప్రత్యేకతను సంతరించుకొందని, సంప్రదాయ సంస్కృతిలో నడిచే స్త్రీమూర్తి డా.ఐశ్వర్యకు యూత్ ఐకాన్ పురస్కారంతో సత్కరించడం మహోన్నతమైనదని వక్తలు దైవజ్ఞశర్మ, మహ్మద్‌రఫీ, రామారావులు అన్నారు. సారిపల్లి కొండలరావు సౌజన్యంతో యువకళావాహిని, అపర్ణ ఫైన్‌ఆర్ట్ ఫౌండేషన్ అండ్ పోలెన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో టాప్‌మోడల్ ఇండియా 2023 మిస్‌గ్లోబ్ ఇండియా 2023 అవార్డులు అందుకున్న సందర్భంగా అపర్ణ, సోనాకపూర్‌ల నిర్వహణలో సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ అతిథులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, దైవజ్ఞశర్మ, డా. మహ్మద్‌రఫీ, అల్కామనోజ్, వసుశ్రీకపూర్, కరుణ, జి.వెంకట్‌రెడ్డి, ఎస్వీ రామారావు, సారిపల్లి అనూరాధ డా. ఐశ్వర్యను ఘనంగా సత్కరించారు.

## శశిధర్‌రెడ్డిని కలిసిన బిజెపి శ్రేణులు



సంజీవరెడ్డి నగర్, నవంబర్ 3, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ జాతీయస్థాయి ఎలక్షన్ కమిటీ వారు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను మూడవ లిస్టులో అధికారికంగా సనత్‌నగర్ నియోజకవర్గానికి మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి పేరుని ప్రకటించిన తరువాత వారి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పరివార్ సభ్యులు ఎచెన్ సురేష్, తాళ్ళ జైహింద్‌గౌడ్, పోలిమేర సంతోష్‌కుమార్‌లు మర్రి శశిధర్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గానికి బిజెపి టికెట్ కేటాయించాలని బిజెపి శ్రేణుల నిరాహార దీక్ష



బాలానగర్ జోన్ ప్రతినిధి నవంబర్ 3, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం టికెట్టు బిజెపికి కేటాయించాలని కోరుతూ కూకట్‌పల్లికి చెందిన బిజెపి శ్రేణులు శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీతో పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో కూకట్‌పల్లి అసెంబ్లీ సిగ్మెంట్‌కు సంబంధించిన టికెట్ ఖచ్చితంగా బిజెపి అభ్యర్థికే ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతూ కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి కార్యాలయం వద్ద ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహారా దీక్ష కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో పాటుగా మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షలో మధ్యప్రదేశ్ బిజెపి ఇంచార్జీ మురళీధర్‌రావు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సూర్యారావు వివిధ మోర్చాల విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



శేరిలింగంపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని హాఫీజ్‌పేట్ సాయినగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు హాఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ గులాబి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. మదీనాగూడ గ్రామాన్ని తమ హాయాంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే రోజులలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. యువతరమంతా బీఆర్ఎస్ వైపే ఉందని, యువతపెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరటం శుభసూచికమన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బాలాజీగౌడ్, శంకర్, శాంతప్ప, చిన్నప్ప, అంబాదాసు, నందకిశోర్, శివ, నయిమ్, జాకీర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుభంద సంఘాల ప్రతినిదులు, అభిమానులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు**

**కంటోన్మెంట్..** అత్భుతమైన అభివృద్ధితో, సంక్షేమ కార్యక్రమాల అమలుతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అన్ని వార్గల ప్రజల అభిమానాన్ని చురగొన్న బీఆర్ఎస్ పార్టీ మూడోసారి కూడా అధికారంలోకి రాబోతోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ సీ క్లాస్‌కు చెందిన 15 మంది యువకులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీ క్లాస్‌కు చెందిన జ్ఞాని ఆధ్వర్యంలో సంజీవ్, జగదీష్, కార్తిక్, వినోద్, సునీల్, రామ్ పార్టీలో చేరారు.

## అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ మళ్లీ గెలవాలి

**మెనిఫెస్టోలో లేని పథకాలను తెచ్చిన ఘనత కెసిఆర్‌దే**

**హైదరాబాద్‌లో మరోలక్ష డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తాం**

**మీట్‌ది ప్రెస్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



హైదరాబాద్, నవంబర్ 3,ప్రభాతవార్త: తొమ్మిదేళ్ల సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఇంతటితో ఆగిపోకుండా ప్రజలు బిఆర్ఎస్‌కు మరోఅవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూస్తూ ఎలాంటి సాయం చేయకపోయినా సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణలో అద్భుతమైన కార్యక్రమాలు జరగుతున్నాయున్నరు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మీట్‌ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ..మిగతా రాష్ట్రాలకు ఆదర్శ ప్రాయంగా మారాయన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా వ్యవసాయరంగంలోనే ఉన్నాయని ..ప్రభుత్వం వ్యవసాయానికి దన్నుగా అందిస్తున్న 24గంటల కరెంట్ సరఫరా ..దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. రైతు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేస్తూ ..గిట్టుబాటు ధరను అందిస్తుందన్నారు. రైతుబంధు, రైతుభీమావం టి పథకాలతో రైతుకుటుంబాలకు అదురువుగా నిలిచాయన్నారు. ఐటిరంగంలో హైదరాబాద్ సాధించిన అభివృద్ధి మనకళ్ల ముందే కనిపిస్తుందని భాగ్యనగర అభివృద్ధిలో కెటిఆర్ పాత్ర మరువలేనిదన్నారు. నేడు హైదరాబాద్ మినీ ఇండియాగా మారిందని ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన ప్రజలు హైదరా బాద్‌లో హాయిగా బతుకుతున్నారన్నారు.

## ప్రకాశ్‌గౌడ్‌తోనే రాజేంద్రనగర్ అభివృద్ధి చెందింది : మేయర్


బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని 18.వ.వార్డులో ప్రచారం చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు

నార్సింగి, నవంబర్ 3 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ చొరవతోనే అభివృద్ధి చెందిందని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 18.వ,వార్డులో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌తో కలిసి మేయర్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని, సాదర ఆహ్వానాలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉండడం వలన అభివృద్ధి వేగంగా జరిగిందన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మనమంతా బిఆర్ఎస్ పార్టీకే అండగా ఉండాలని, ఎన్నికల్లో ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ప్రకాశ్‌గౌడ్ పిలిస్తే పలికే నేత అని, నిత్యం జనం మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటు పడే నాయకుడని, అలాంటి నేతకు మరో మారు అవకాశం కల్పిద్దామన్నారు. కుగ్రామాలన్నీ హైటెక్‌సిటీల్లాగా మారాయంటే దానికి ప్రకాశ్‌గౌడ్ దూరదృష్టి, ప్రణాలికలే కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తలారి చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, అస్లాం, సాగర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేతలు నాగరాజు, గోపాల్, రజాక్, యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో బిజెపి జెండా ఎగురవేస్తాం

**బీజేపీ ముషీరాబాద్ అభ్యర్థి పూసరాజు**


సమావేశంలో ప్రసంగిస్తున్న పూసరాజు

ధర్నాచౌక్, నవంబర్ 3, ప్రభాతవార్త: ముషీరాబాద్ ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కార్పోరేటర్లు అందరి సహకారంతో ముషీరాబాద్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ముషీరాబాద్ అభ్యర్థి పూసరాజు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న తనను గుర్తించి, స్థానికుడైన తనకు ముషీరాబాద్ టిక్కెట్టు ఇచ్చినందుకు బీజేపీ అధిష్టానానికి ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గంలో అందరినీ కలుపుకు పోతామని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరం ఐక్యంగా బీజేపీ విజయమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని, నామినేషన్ వివరాలు కూడా త్వరలో తెలియచేస్తామన్నారు. ఈ సమావేశంలో పూస కృష్ణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయానికి సహకారమందిస్తా

**జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి**


ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్ గూడ, నవంబర్ 3, ప్రభాత వార్త : బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జూబ్లీ హిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్ర వారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అందరం కలిసి పనిచేసి రాబోయే రోజుల్లో ముఖ్య మంత్రి కేసీఆర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించి తెలం గాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెల్దామన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి సన్నిహితులను బీఆర్ఎస్ పార్టీలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కదీర్, నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బాకీ, సుధాకర్, లియాకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఓటు వేయాలి

నార్సింగి, నవంబర్ 3 ప్రభాతవార్త : మణికొండలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధిని చూసి అండగా నిలువాలని, ఎన్నికల్లో మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దని ఓటర్లకు సూచించారు.

## ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మన్సురాబాద్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో మాట్లాడుతున్న ఎస్.వి.కళాశాల సూర్యాపేట పూర్వ విద్యార్థులు ధనంజయ్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, నరేష్, నరసింహా

హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త : మాన్సూరాబాద్ (ఎల్.బి.నగర్) కేబీఆర్ కన్వెన్షన్‌లో ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10:30గంటలకు మన్సురాబాద్ ఎస్.వి.కళాశాల, సూర్యాపేట పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరగనున్నది. ఈ సమ్మేళనంలో ఎస్.వి.కళాశాల ఆవిర్భావమైన 1971 నుంచి 2033వరకు పూర్వ విద్యార్థులు హాజరు కావాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్.వి. కళాశాల, సూర్యాపేట పూర్వ అధ్యక్షులు బండారు ధనుంజయ్, ఉప్పు సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు పాటి సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ అక్కిరాజు దుర్గాప్రసాద్, దూగుంట్ల నరేష్, మొరిశెట్టి నరసింహారావు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి వలసలు



పార్టీలో ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్

ఫిల్మ్‌నగర్, నవంబర్ 3, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ సీనియర్‌నేత కంటెస్టెట్ బిజెపి అభ్యర్థి బాలప్రకాష్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కెటిఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో వెంకటేశ్వరరావు, బిజెపి సెంట్రల్ జిల్లా ఆర్‌టిఐ కన్వీనర్ కృష్ణకాంత్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి, శివకుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, లింగం వైశ్య సేవా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి వలసలు


కాంగ్రెస్‌పార్టీలో చేరిన యువతకు పార్టీ కండువాకప్పి స్వాగతం పలుకుతున్న జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించి అధికారంలోనికి రావడం ఖాయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్య అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మదీనాగూడ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పలుపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దాదాపు 3వందల మందికిపైగా యూత్ సభ్యులు, యువనాయకులతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు మద్దతు తగ్గుతోందని, రానున్నది కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE V TH ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**E.P NO 650 OF 2023 IN O.S NO 659 OF 2014**

Between:
B.Venkateswar Reddy ...**Decree Holder/Plaintiff**
**AND**
Mrs.Naseem Suithana, & others ...**Judgment Debtors/Defendants**

To
1. Mrs.Naseem Sulthana, W/o Md.Mahamood Hussain, Aged about 59 years, occ: House wife, Rep by her AGPA Holder,M/S Vision Constructions rep by its Prop. T.Raghunandhan Rao who is No-3 herein,
2. M/S Vision Constructions rep by its Prop T.Raghunandhan Rao, Having it's registered office, Flat No.102, A Block, Hi-Line Ansari Complex, Humayun Nagar, Hyderabad who is No-3 herein.
3. T.Raghunandhan Rao, S/o T.Venkat Rao, aged about 45, occ: proprietor of M/S Vision Constructions, No.1 to 3, R/o Flat No.102, A Block, Flat No.102, A Block, Hi-Line Ansari Complex, Humayun Nagar, Hyderabad.

Please take notice that, the above named Decree Holder have filed an Execution Application vide E.P.No. 650 of 2023 in OS No. 659 of 2014, under Order XXI Rule 54 of the CPC, before Hon'ble V TH Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar seeking an order of attachment of EP schedule and the same may be put to public action under Order XXI Rule 64, 66 of CPC, in respect of the Petition Schedule Property against you and the same is posted for your appearance **04-12-2023 at 10:30 a.m.** Hence you are hereby directed to appear, either in person or through Advocate for filing your objections/counter, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
**T.SREENIVASA REDDY**
Advocate
O/o: 3-11-467/NR, Shivaganga Colony, L.B.NAGAR, Hyderabad
**Mobile No. 9059911683**

**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT SECUNDERABAD**
**O.S.NO.129 OF 2019**

BETWEEN:
Canara Bank, Begumpet Branch, Sec'bad. ...**Plaintiff**
AND
Smt Sadhvi Ponnala ...**Defendant**

To,
Smt Sadhvi Ponnala, W/o P.N. Rama Raj, Aged about 47 years, R/o. H.No.1-11-177/A, Shyamlal Buildings, Begumpet, Sec'bad, Hyderabad-500002. Ph.No. 7801036744.

Take Notice that the above named plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.3,43,275/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **15th December, 2023, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**N.VENUGOPALA RAO,**
Advocate
1-2-234/2/1, Plot No.2/P, S.R.L Colony, Road No.4, Kothapet, Hyderabad.
**Cell No.98492 64568**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT HYDERABAD**
**O.A. No. 684 / 2022**

Between:
**Union Bank of India** (Erstwhile Andhra Bank), Tirumalgherry Branch, Secunderabad ...**Applicant**
AND
1. **Mr. Naresh Vallal,** S/o Govind Vallal, R/o Plot No. 22/1, H.No. 5-15-128, New SBH Colony, W Marredpally, Secunderabad
2. **Mr. Govind Vallal,** S/o Late Narssappa Vallal, R/o. Plot No. 22/1, H.No.5-15-128, New SBH Colony, W Marredpally, Secunderabad
3. **Mrs. Sushmitha Vallal,** W/o Naresh Vallal, R/o. Plot No.22/1, H.No.5-15-128, New SBH Colony, W Marredpally, Secunderabad.

...**Defendants No.1 to 3**

Whereas **O.A. No. 684 of 2022** was listed before Hon'ble Presiding Officer on **08-01-2024.**

Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for Recovery of debts of **Rs.53,79,338.10 ps** (application along with copies of documents etc., annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or asset otherthen properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and appear before Registrar **on 08-01-2024 at 10.30 A.M.** failing which the application shall be heard decided in your absence.

*Given under my hand and seal of the tribunal on this date of 1st November 2023.*

**Signature of the Authorised Officer to issue Summons**
**M/s Dyumani & Co., Advocates & Solicitors**
Flat No.A-407, Mathrusri Apts., 3-5-873, Hyderguda, Hyderabad-29
**Fax & Phone: 23234894**
**Cell No.9393009284**

## మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై తనకు నమ్మకం ఉంది : సబితారెడ్డి



కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న సబితారెడ్డి ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించి మరోసారి అధికారం ఇస్తారనే నమ్మకం తనకు ఉందని మంత్రి, నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని ఆదర్శ కాలనీలో జరిగిన స్థానిక ప్రజల ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలను, యువతను ఆప్యాయంగా పలకరించిన ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అందుబాటులో ఉండి అభివృద్ధి, సంక్షేమం చేస్తారనేది ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. గడచిన 5 సంవత్సరాలకాలంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన ఉందని ఆమె తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మరో సారి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంకి వచ్చి ప్రజా సేవ చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : అందెల



శ్రీరాములుయాదవ్ సమక్షంలో బిజెపిలో చేరిన నాయకులు

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ మురికివాడల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా యువకులు డప్పు వాయిద్యాల మధ్య బాణసంచా కాల్చి అందెలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం చేసి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో బిజెపికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అధికారంలోకి వస్తే మురికివాడల రూపురేఖలు మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చవ్వ శ్రవణ్‌కుమార్, రాత్లావత్ రవినాయక్, బుచ్చి రాములు, దాస్, శ్రీనివాస్ నాయక్, ముఖేష్ యాదవ్, రాఘవేందర్, యాదగిరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో...** బీజేపీతోనే ఉచిత విద్యా, వైద్యం సాధ్యమని అందెల శ్రీరాములుయాదవ్ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరగ వారికి అందెల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒకే గూటి పక్షులని వారిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు : ఎంపిఆర్



పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతున్న పార్టీల నేతలు

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్‌లో పలువురు పార్టీ నేతలు పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తవిడబోయిన గిరిబాబు, ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, సుర్వి మురళీగౌడ్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ వరకు నామినేషన్లు : పంకజ

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లో స్వీకరించబడతాయని ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. 13వ తేదీన నామినేషన్ పత్రాలను పరిశీలిస్తామని, నామినేషన్ ఉపసంహరణ 15వ తేదీన ఉంటుందన్నారు. ఎన్నికలు 30వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని ఆమె సూచించారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఇ హన్మంతరెడ్డి, ఎఇ రాజేంద్రరెడ్డి తదితరులు
మరో చిత్రంలో వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న డిఇ సురేష్

**మలక్‌పేట, నవంబరు 3 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందస్తామని అస్మాన్‌ఘడ్ విద్యుత్ శాఖ డిఇ హన్మంతరెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పలువురు వారు ఎదుర్కొంటున్న సమస్యలను డిఇ హన్మంతరెడ్డి, ఎఇ రాజేంద్రరెడ్డిలకు వివరించారు. వారు వెంటనే స్పందించి వారు పేర్కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని స్పష్టం చేసారు. అనంతరం వినియోగదారులు అడిగి ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు. వినియోగదారులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇలు వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, ప్రీతి, సబ్ ఇంజనీర్లు వరుణ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

**చంపాపేట విద్యుత్ కార్యాలయంలో...** విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిఇ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డిఇ సురేష్ మాట్లాడుతూ వినియోగదారులు సమస్యలను తక్షణమేపరిష్కరిస్తామని, మెరుగైన సేవలు అందిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కి విజయానికి కృషి : రామ్‌రెడ్డి



మల్‌రెడ్డి రామ్‌రెడ్డితో మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్ విజయం కోసం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్‌రెడ్డి రాంరెడ్డిని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి మధుయాష్కీగౌడ్ కలిసిన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఇన్ని రోజులు పార్టీకి సేవలు చేశానని, అసంతృప్తిని తెలియజేసిన మాట వాస్తవమే కానీ అధిష్టానం ఈ సీటుని ఎందుకు బీసీలకు కేటాయించాల్సి వచ్చిందో వివరించి భవిష్యత్తులో పార్టీలో సముచితస్థానం తప్పకుండా ఉంటుందని ఇచ్చిన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నాతో కలిసి పని చేసిన నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌ని గెలిపించడానికి శాయశక్తుల కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలందరూ ఒకే తాటిమీదికి రావడంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొందన్నారు.

## కెఎల్‌ఆర్‌ను భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలి : కాంగ్రెస్ నాయకులు




సభలో చల్లా నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జంగారెడ్డిలు

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీనియర్ నాయకుడు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, జడ్పీ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డిలు ప్రజలకు పిలుపునిచ్చారు. కెఎల్‌ఆర్ గెలుపుకోసం మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ జరిగిన భారీ బహిరంగ సభలో వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిర్వచనం కాంగ్రెస్‌పార్టీ అని, అభివృద్ధి, సంక్షేమానికి బాటలువేసింది కాంగ్రెసేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పార్టీ అమలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమానికి ముందుకు వచ్చిన కెఎల్‌ఆర్‌ను భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సామిడి గోపాల్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, కీసర యాదిరెడ్డి, నిమ్మల వెంకటేశ్‌గౌడ్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి, ఎరుకల మురళిగౌడ్, ఎర్రవెళ్ళి అరుణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఎస్‌పి గూటికి కొత్త మనోహర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ బహిష్కృత నేత, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్త మనోహర్‌రెడ్డి బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి)లో చేరారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర కార్యాలయంలో బిఎస్‌పి అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ కొత్త మనోహర్‌రెడ్డికి కండువా వేసి ఆహ్వానించి వెంటనే పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి చీఫ్ కో-ఆర్డినేటర్ మంద ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లింగం, దయానంద్, మహేష్‌చారి, మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, భాగ్యరాజ్, గిరి, రాజ్‌కుమార్, గుల్ల సంతోష్, రాపాక సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేట బిఆర్‌ఎస్ అభ్యర్థి అజిత్‌రెడ్డి ప్రచారానికి ఆదిలోనే హంసపాదు...?

**సైదాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** మలక్‌పేట బిఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి ప్రచారానికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. సైదాబాద్ డివిజన్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించడానికి ఎన్నికల కమీషన్‌తో పాటు పోలీసుల అనుమతి తీసుకున్నప్పటికీ స్థానిక నాయకులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రచారం ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తూ ప్రచారంలో కలిసి రావడానికి నిరాకరించడంతో విధిలేని పరిస్థితిలో సైదాబాద్ డివిజన్‌లో శుక్రవారం ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతతోపాటు స్థానిక నాయకులకు ముందస్తు సమాచారం ఇవ్వక పోవడంతో వారు ప్రచారానికి రావడానికి నిరాకరించారు. దీంతో అజిత్‌రెడ్డి తన ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు.

## ఎల్‌బినగర్‌లో రెండు నామినేషన్లు దాఖలు

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు మొదటి రోజైన శుక్రవారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా చామకూర రాజయ్య, అమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా మంచాల శ్రీకాంత్ తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు పంకజ తెలిపారు.

## యాకుత్‌పుర నియోజకవర్గంలో నామినేషన్లు నిల్

**సైదాబాద్,నవంబరు 3 ప్రభాతవార్త:** యాకుత్‌పుర నియోజకవర్గంలో మొదటి రోజు ఎవరు నామినేషన్లు దాఖలు చేయలేదు. చంపాపేట మెయిన్ రోడ్డుపై ఉన్న సైదాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో యాకుత్‌పుర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

## బీఆర్‌ఎస్ పార్టీలో బిజెపి నాయకుల చేరిక

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన బీజేపీ నాయకులు దిండు ప్రవీణ్‌గౌడ్, దయాల మధుసూదన్, సురేష్‌లు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి కిషన్‌రెడ్డిని గెలిపిస్తే మంత్రి పదవి రావడం ఖాయమని, నియోజకవర్గ అభివృద్ధి మరింతగా జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి విజేందర్‌రెడ్డి, ఈదమ్మల బలరాం, సత్యనారాయణరెడ్డి, జగన్, నగేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో మొదటి రోజు రెండు నామినేషన్లు

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఉప్పల్ నియోజకవర్గంలో మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో అధికారులు సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాగా శుక్రవారం మొదటి రోజు తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ నుంచి ఎం.మల్లేశం, ఇండిపెండెంట్ అభ్యర్థిగా రేవు చిన్న ధన్‌రాజ్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య తెలిపారు.

## సిఎం సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన ఎడ్ల

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ బిఆర్‌ఎస్‌లో చేరారు. టిడిపిని వీడిన రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మల్లేష్ ముదిరాజ్ ఎర్రవెళ్ళిలోని కెసిఆర్ ఫాం హౌస్‌కు తరలివెళ్ళి అక్కడ సిఎం చేతుల మీదుగా గులాబి కండువా కప్పుకున్నాడు.

## నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, నవంబరు 3 ప్రభాతవార్త:** వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్యనగర్ కాలనీలో బిజెపీ కాంగ్రెస్ నాయకులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో దాదాపు 140 మంది బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి సుధీర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరికైన వారిలో ప్రధానంగా బీజేపీ నుంచి గోపాల్, యాదయ్య, కన్నా, స్వరూప, కాంగ్రెస్ నుంచి కృష్ణమాచారి, లక్ష్మన్, నర్సింగ్‌రావు, సురేష్ తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి, సంక్షేమపథకాలు నచ్చి పార్టీలోచేరడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీనిచ్చారు. పార్టీ మేనిఫెస్టోతో అన్ని రకాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసామన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని, కొన్ని సమస్యలున్నాయని వాటిని కూడా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, గజ్జల మధుసూదన్‌రెడ్డి, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, చింతల రవికుమార్‌గుప్త, మధుగౌడ్ బస్తివాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం...** ఎల్.బి.నగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గెలిపించాలని హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం డివిజన్‌లోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

కార్యక్రమాలు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫించన్లు, షాదీముభాకర్, కళ్యాణలక్ష్మి, సీఎంరిలీఫ్‌ఫండ్‌ను అందించడంద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక సహకారం అందించారని, రైతుబంధు, రైతు బీమా అమలు చేయడం ద్వారా అన్నదాతకు అండగా నిలిచారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా సుధీర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లోకి వచ్చి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారని గుర్తుచేశారు. కారుగుర్తుకు ఓటువేసి సుధీర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం కొనసా గించారు. కార్యక్రమంలో నాయకులు నగేష్, పౌరందరమేష్, రాకేష్‌కుమార్ పాల్గొన్నారు.

## బిజెపి జెండా ఎగరవేస్తాం : సామ రంగారెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సామ రంగారెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబరు 3 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి కార్పొరేటర్లు, గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన నల్లు ఇంద్రసేనారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కనపడుతున్నాయే తప్ప బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ కనపడటం లేదని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ సెంట్రల్ కాలనీలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు ఓటుద్వారా తగిన బుద్ధి చెప్తారన్నారు. తమ పార్టీ కార్యకర్తలు నాయకులు కార్పొరేటర్లు డివిజన్‌లో అభివృద్ధిపై దృష్టి సారించి కోట్లాది రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ బిజెపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నరేష్ యాదవ్, శాంతిదేవిమిత్ర, రాజేంద్రప్రసాద్, అమరేందర్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, మహేందర్‌రెడ్డి, రాజుగౌడ్, జీవన్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు - మల్కాజిగిరి అభివృద్ధికి మలుపు : మర్రి మమతారెడ్డి



ఇంటింటి ప్రచారంలో మర్రి రాజశేఖర్ రెడ్డి భార్య మమతారెడ్డి..

**నేరేడ్‌మెట్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీని అందించాలని ఆయన సతీమణి మర్రి మమతారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్‌పరిధిలో సైనిక్‌విహార్ కాలనీలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన పలు పథకాలను ప్రజలకు వివరించారు. మల్కాజిగిరి అభివృద్ధి రాజశేఖర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, శివ, రాజేష్, శ్యామ్, రమేష్, సుమన్‌గౌడ్, సాయిగౌడ్, నారాయణ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, గోపి, ఉత్తమ్‌రెడ్డి, సాయి, ప్రకాష్, క్రాంతి, కళ్యాణ్, శోభ,పరిమళ, ఆర్తి, నవనీత, రుబానా మహిళలు పాల్గొన్నారు.

## బీసీ వ్యతిరేక బిఆర్‌ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలి : మధుయాష్కీగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

**ఎల్‌బినగర్, నవంబరు 3 :** బీసీ వ్యతిరేక బిఆర్‌ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ పిలుపునిచ్చారు. కొత్తపేటలోని రాజధాని గార్డెన్‌లో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాగోల్ శుభం కన్వెన్షన్ సెంటర్లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సింహగర్జన కార్యక్రమంలో మధుయాష్కిగౌడ్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణు విశ్వకర్మలను, బీసీలను మోసం చేస్తుందన్నారు. పెట్రోల్ పోసుకున్న హరీష్ రావుకు అగ్గిపెట్ట దొరకలేదు కానీ అతను రెచ్చగొట్టడంవల్ల బంగారం లాంటి శ్రీకాంతచారి అగ్నికి ఆహుతయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుద్రరాజు, ఓబిసి నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్, ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వజీర్ ప్రకాష్‌గౌడ్, లింగాల కిషోర్‌గౌడ్, శైలజారెడ్డి, దుద్దు సుబ్రహ్మణ్యం, ఎస్‌కె.షరీఫ్, దినేష్‌సింగ్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మలక్‌పేట నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి సరూర్‌నగర్ చెరువుకట్టపై ఉన్న భవాని శంకర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర ం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిల్కూరు రాంరెడ్డి, అశోక్ తదితరులు (ప్రభాతవార్త, సైదాబాద్)

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి : మైనంపల్లి



ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఈస్ట్ ఆనంద్ డివిజన్ కస్తూర్బానగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని కాలనీవాసుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న 6 పథకాలను వివరించి రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్‌సింగ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, బి.కే. శ్రీనివాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, బ్రహ్మయ్య, కిషోర్, శ్యామ్‌రావు, రోజా రమణి, పద్మ, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తక్షణమే పరిష్కారం : సిజిఎం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సిజిఎం సాయిబాబా, ఎస్ఇ రాముడు తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** విద్యుత్‌సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిజిఎం సాయిబాబా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం హబ్సిగూడ ఎస్ఇ కార్యాలయంలో జరిగిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో సిజిఎం సాయిబాబా, ఎస్ఇ రాముడు, డిఇ సాయిప్రసాద్, డిఇ టెక్నికల్ సూర్యనారాయణ, ఎస్ఎఇ, ఎడిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిజిఎం సాయిబాబా, ఎస్ఇ రాముడు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందిస్తున్నారని, గతంలో కంటే చాలా వరకు ఫిర్యాదులు తగ్గాయని, చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## కాషాయ జెండా ఎగురవేస్తాం : ఎన్వీఎస్ఎస్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఉప్పల్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ పాలిటెక్నిక్ మైదానం, వీరరాజిరెడ్డి పార్కు, రవీంద్రనగర్, కాకతీయనగర్ తదితర ప్రాంతాల్లో వాకర్స్ ప్రతినిధులను కలిసి బిజెపికి ఓటు వేయాలని కోరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో తన హాయంలోనే అభివృద్ధి జరిగిందని, గత ఐదేళ్లలో పేదలకు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలక్‌పేట ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద భారీ పోలీసు బందోబస్తు



నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన డిసి రోహిత్‌రాజ్, ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి

**మలక్‌పేట, నవంబరు 3 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ చౌరాస్తాలోని జిహెచ్‌ఎంసి డిప్యూటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. కేంద్రాన్ని సౌత్‌ఈస్ట్ జోన్ డిసిపి రోహిత్‌రాజ్, ఎసిపి శ్యాంసుందర్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు సందర్శించి సమీక్షించారు.

**స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు..** నామినేషన్ ప్రారంభమైన మొదటి రోజున మలక్‌పేట ఎన్నికలకేంద్రంలో యాఖుత్‌పురాకు చెందిన ఎండి. అక్బర్ అలీఖాన్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా మరో ముగ్గురు వ్యక్తులు నామినేషన్ పత్రాలను తీసుకెళ్లారని ఇఆర్‌ఓ జయశ్రీ తెలిపారు.

**వెనుతిరిగిన బిఎస్‌పి అభ్యర్థి...** నామినేషన్ వేయడానికి వచ్చిన బిఎస్‌పి అభ్యర్థి రమేష్ సమయం దాటిపోవడంతో పోలీసులు కేంద్రంలోకి అనుమతించకపోవడంతో నాయకులు, కార్యకర్తలతో వెళ్లిన రమేష్ వెనుదిరిగారు.